**Publication:** Sakshi
**Date:** 31/07/2013
**Edition:** Hyderabad
**Page No.:** 7
**Headline:** Quiz Competitions help discover talent in students

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు

కలెక్టరేట్, న్యూస్‌లైన్: క్విజ్ పోటీలు విద్యార్థులలో నిక్షిప్తమై ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని రీజినల్ పాస్‌పోర్టు అధికారి డాక్టర్. కెఎస్. శ్రీకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) ఆధ్వర్యంలో స్మార్ట్ టెక్ విజార్డ్–2013 పేరిట క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో నగరంలోని 100 పాఠశాలలకు చెందిన 8–12వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. విద్య, సామాజిక విషయాలపై అవగాహన పెంపొందించే విషయాలపై క్విజ్ కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీకర్‌రెడ్డి మాట్లాడుతూ క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొంది మరింత




బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

ఉత్సాహంతో రాణించగలరన్నారు. టీసీఎస్ రీజినల్ కార్యాలయం ఉపాధ్యక్షుడు వి. రాజన్న మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఈ క్విజ్ పోటీలను నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ క్విజ్ పోటీలలో బేగంపేట్‌లోని గీతాంజలి సీనియర్స్ స్కూల్ విద్యార్థులు సిద్ధార్థ్ బి. రామ్, యాష్‌లు ప్రథమ బహుమతి పొందగా, నారాయణగూడకు చెందిన ఎఫ్ఐఐటీజేఈఈ విద్యార్థులు అనిరుధ్, ఎం. తుశాంత్‌లు ద్వితీయ బహుమతులు పొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఐపాడ్, జిమ్‌బ్యాగ్, హెడ్‌ఫోన్స్, యూఎస్‌బీ పెన్‌డ్రైవ్‌లను బహూకరించారు. పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జంటనగరాలకు చెందిన పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.